సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందజేత

దుగ్గొండి ప్రజాదర్బార్ అక్టోబర్ 28 :

మండలం లోని మల్లెపల్లి గ్రామం కి చెందిన కుక్కమూడి పూలమ్మ కి 1 లక్ష రూపాయలు, కుక్కమూడి సదానందం కి 25 వేల రూ పాయలు, వేల్పుల రవీందర్ కి 21వేల రూపాయలు, భాషబో యిన సమ్మయ్య కి 29 వేల రూపాయల – మిగతా5లో

ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

వరంగల్ జిల్లా అనుబంధం

గురువారం 29 అక్టోబర్ 2026 పేజీలు : 6

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

-ఆరోగ్యకరమైన, మత్తు రహిత దేశాన్ని నిర్మిద్దాం

-హనుమకొండ జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు చాహత్ బాజ్‌పాయి

-ఆర్ట్స్ కళాశాల నుండి రెడ్ క్రాస్ సొసైటీ వరకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీ

హనుమకొండ ప్రజాదర్బార్ అక్టోబర్ 28:

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు చాహత్ బాజ్ పాయి అన్నారు. యువత, విద్యార్థులు, ప్రజల్లో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు నషా ముక్త్ భారత్ అభియాన్లో భాగంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహి ంచారు. యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణ నుంచి హనుమకొండ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయం వరకు నిర్వహించిన ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు చాహత్ బాజ్‌పాయి జెండా ఊపి ప్రారంభించి, స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలని, కుటుంబ సభ్యులు, స్నేహితులు,

పరిసర ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాలని, మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. మాదకద్రవ్యాల లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత తమ శక్తి, ప్రతిభను విద్య, క్రీడలు, సామాజిక సేవ, దేశ నిర్మాణం వంటి సానుకూల కార్యక్రమాల వైపు మళ్లించాలని సూచించారు. ర్యాలీలో పాల్గొన్న రెడ్‌క్రాస్ పాలకవర్గ సభ్యులు, విద్యార్థులు “మాదకద్రవ్యాలకు నో చెప్పండి – – ఆరోగ్యకరమైన జీవితానికి అవును చెప్పండి”, “డ్రగ్స్‌కు దూరంగా ఉండండి -- దేశాభివృద్ధిలో భాగస్వాములు కండి” వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు. మాదకద్రవ్యాల అలవాటు వ్యక్తి ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు,

మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, డాక్టర్ సి.హెచ్. సంధ్యారాణి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, డాక్టర్ గొట్టిముక్కల శ్రీలక్ష్మి, పొన్నాల సంయుక్త, రెడ్‌క్రాస్ సిబ్బంది, యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వరంగల్ లో ఘనంగా ఐఎఫ్డబ్ల్యూజే వ్యవస్థాపక దినోత్సవం

ఐఎఫ్ డబ్ల్యూజె 76 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేస్తున్న టిడబ్ల్యూజెఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ

వరంగల్ ప్రజాదర్బార్ అక్టోబర్28:

ఐఎఫ్డబ్ల్యూజే 76వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర వ్యవ స్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆదేశానుసారం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం దేశాయి పేటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు జక్కుల విజయ్ కుమార్ మాట్లాడుతూ భారతదే శంలోని కాక ఆసియా ఖండంలో జర్నలి స్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాడు తున్న ఏకైక సంఘం ఐఎఫ్డబ్ల్యూజే అని రాష్ట్రంలో టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్న లిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కా రానికి ఇండ్లు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డు, జర్నలిస్ట్ పెన్షన్లు, జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు, అర్హులైన జర్నలిస్టు లందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని అనునిత్యం పోరాడుతున్న ఏకైక సంఘం టిడ బ్ల్యూజేఎఫ్ అని అన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు అందరూ ఐక్యతతో పోరాడి తమ హక్కులు సాధించుకోవాలని తద్వారా జర్నలిస్టులు ఐక్యత చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు వెల్ది రాజేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్, సహాయ కార్యదర్శి రాంపల్లి శ్రీనివాసాచారీ, సభ్యులు జూలూరు సతీష్, మొగిలి, రవి, మహేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో చెన్నారావుపేటను కరువు మండలంగా ప్రకటించాలి

-ఎంసీపీఐయూ మండల కార్యదర్శి జన్ను రమేష్.

చెన్నారావుపేట, ప్రజా దర్బార్,అక్టోబర్ 28:

ఎల్‌నినో ప్రభావంతో రైతులు, పేద ప్రజలు ఉపాధి కోల్పోతున్న నేపథ్యంలో చెన్నారావుపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటిం చాలని ఎంసీపీఐయూ మండల కార్యదర్శి జన్ను రమేష్ రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రం లో పార్టీ ఆధ్వర్యంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని 30 గ్రామ పంచాయతీల పరిధిలో ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయంపై ఆధారపడిన రైతులు, వ్యవసాయ కూలీలు ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల జీవనం కష్టంగా మారిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రతి రేషన్ కార్డుదారుడికి రేషన్ షాపుల ద్వారా 12 కిలోల బియ్యంతో పాటు 14 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించి, జీవనోపాధికి భరోసా కల్పించాలని జన్ను రమేష్ కోరారు.

ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా పనిచేయాలి

- మర్రి యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

-వరంగల్ తూర్పు లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నహకా సమావేశం

-ఎన్రోల్మెంట్‌లో వరంగల్ తూర్పు నియోజకవర్గం ముందంజలో ఉండటం అభినందనీయం -- మర్రి యాదవ రెడ్డి

వరంగల్ ప్రజాదర్బార్ అక్టోబర్ 28:

పట్టభద్రుల ఎనికల్లో విజయమే లక్ష్యంగా బిఆర్ఎస్ కార్యకర్తలు పనిచేయాలని వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్, మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం రాజశ్రీ గార్డెన్స్‌లో వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి యాదవ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం ముందంజలో ఉండటం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నన్నపునేని నరేందర్ కి, డివిజన్ బాధ్యులకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇకపై కూడా కొత్తగా అర్హత పొందిన పట్టభద్రులతో పాటు గతంలో ఓటు నమోదు చేసుకున్నవారి వివరాలను పరిశీలిస్తూ, ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకునేలా కృషి చేయాలని సూచించారు. ఎన్రోల్మెంట్ పూర్తయిన అనంతరం ప్రతి పట్టభద్రుడి ఇంటికి వెళ్లి, బీఎల్వోల ద్వారా ఓటు నమోదును ధృవీకరించుకునేలా డివిజన్ ఇన్‌చార్జ్‌లు, ఎమ్మెల్సీ ఎన్నికల బాధ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పిలుపునిచ్చారు. నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పట్టభద్రుల ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తూ నియోజకవర్గాన్ని ముందంజలో నిలిపిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు వరంగల్, కిలా వరంగల్ మండలాల పరిధిలో మొత్తం 13,650 మంది పట్టభద్రులు దరఖాస్తు చేసుకోగా, అందులో వర్ధన్నపేట, హనుమకొండ నియోజకవర్గాలకు సంబంధించిన సుమారు 1,600 ఓట్లను మినహాయిస్తే మిగిలిన వాటిలో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల కృషితో 5,600 మంది పట్టభద్రుల ఎన్రోల్మెంట్ చేయించడం జరిగిందని తెలిపారు. గత 2024 ఎన్నికల సమయంలో నియోజకవర్గంలో సుమారు 14,500 మంది పట్టభద్రుల ఓట్లు ఉండగా, ఈసారి అదనంగా మరో 4,000 మంది పట్టభద్రులను ఎన్రోల్మెంట్ చేయించి మొత్తం 18,500 మంది పట్టభద్రుల ఓటర్ల నమోదును లక్ష్యంగా పెట్టుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రతి డివిజన్‌లో సమన్వయంతో పనిచేయాలని, అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించడంతో పాటు, నమోదైన ఓటు వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించుకోవాలని సూచించారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాచరణ, ఓటరు నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయడం, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ మాజీ అధ్యక్షులు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు, పార్టీ ముఖ్య నాయకులు, పట్టభద్రులు, మహిళా నాయకురాళ్లు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

-ఆరోగ్యవంతమైన యువతతోనే వికసిత్ భారత్--2047 సాధ్యం: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రజాదర్బార్ అక్టోబర్ 28:

భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ, వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బొల్లికుంట వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్, రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ సత్య శారద ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, చదువుపై దృష్టి సారించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యువతకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పై సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో విజేతలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ బేతి అశోక్ బాబు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, అవగాహన కల్పిస్తూ మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని విద్యార్థిని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ బేతి అశోక్ బాబు, వైస్ చైర్మన్ శనబోయిన రాజ్‌కుమార్, సలహాదారులు ఈవీ శ్రీనివాసరావు, కోశాధికారి బొల్లం శివ, రాష్ట్ర మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడు నడెం శాంతి కుమార్, మేనేజింగ్ కమిటీ మెంబర్స్ మండల పరశురాములు, తోట సంపత్ కుమార్, మామిడాల రమేష్ బాబు, డాక్టర్ రాజ్‌కుమార్, తిరుపతిరెడ్డి, ముల్క ప్రసాద్, కళాశాల డైరెక్టర్లు సీహెచ్ వాణి, విశ్వాంబర్ రెడ్డి, అధ్యాపకులు, ఎండీ అజం, రియాజ్ తదితరులతో పాటు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి ఎన్ఐటీ సాంకేతిక సహకారం

-జీడబ్ల్యుఎంసీ--ఎన్ఐటీ వరంగల్ మధ్య కీలక ఒప్పందం..

-పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, ఆధునిక పట్టణ సేవలకు ప్రాధాన్యం

కార్పొరేషన్ ప్రజాదర్బార్ అక్టోబర్ 28:

వరంగల్ నగరాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, మెరుగైన మౌలిక సదుపాయాలతో, సుస్థిర పట్టణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యుఎంసీ), నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) వరంగల్ మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యుఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయ్ సమక్షంలో బుధవారం ఎన్ఐటీ వరంగల్ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జీడబ్ల్యుఎంసీ కమిషనర్ టి. వెంకన్న, ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి కలిసి ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా ఎన్ఐటీ వరంగల్‌లోని విద్యా, పరిశోధన, సాంకేతిక నైపుణ్యాలను నగర అభివృద్ధి కార్యక్రమాలకు అనుసంధానం చేయనున్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఘన వ్యర్థాల నిర్వహణ, స్మార్ట్ పట్టణ ప్రణాళిక, పర్యావరణహిత అభివృద్ధి వంటి రంగాల్లో సాంకేతిక సలహాలు, వినూత్న పరిష్కారాలను అన్వేషించనున్నారు. జీడబ్ల్యుఎంసీ ఇంజనీర్లు, వివిధ విభాగాల అధికారులకు ప్రత్యేక శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలతో పాటు అర్హులైన ఉద్యోగులకు ఉన్నత విద్యావకాశాలను పరిశీలించనున్నారు. జిల్లా కలెక్టర్, జీడబ్ల్యుఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ, నగరాభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన, నిపుణుల సూచనలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రముఖ విద్యాసంస్థల పరిజ్ఞానాన్ని పట్టణ పరిపాలనతో అనుసంధానం చేయడం ద్వారా నగర సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలను కనుగొనవచ్చన్నారు. ఈ భాగస్వామ్యాన్ని సమర్థంగా వినియోగించుకొని మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు మరింత నాణ్యమైన పౌర సేవలు అందించే దిశగా కృషి చేయాలని సూచించారు. వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ, విద్యాసంస్థలు, పట్టణ స్థానిక సంస్థల మధ్య సమన్వయం బలోపేతం కావడం ద్వారా నగర అభివృద్ధికి అవసరమైన వినూత్న పరిష్కారాలను రూపొందించవచ్చని అన్నారు. ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులు, సాంకేతిక శిక్షణ కార్యక్రమాలు, పరిశోధన ఆధారిత పరిష్కారాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జీడబ్ల్యుఎంసీ కమిషనర్ టి. వెంకన్న మాట్లాడుతూ, ఎన్ఐటీ వరంగల్‌తో కుదిరిన ఈ ఒప్పందం నగర అభివృద్ధికి సాంకేతికంగా మరింత బలాన్ని చేకూరుస్తుందని తెలిపారు. నగరంలో ఎదురయ్యే పట్టణ సమస్యలకు శాస్త్రీయ, సాంకేతిక పరిష్కారాలను అన్వేషించేందుకు ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందన్నారు. మున్సిపల్ ఇంజినీర్లు, అధికారులు, సిబ్బందికి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పనితీరును మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు. ఎన్ఐటీ నిపుణుల సలహాలు, పరిశోధన ఫలితాలను అభివృద్ధి కార్యక్రమాల్లో వినియోగించుకొని, పనుల నాణ్యతను పెంచుతూ పౌరులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎన్ఐటీ వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ రతీష్ కుమార్ కూడా ఈ భాగస్వామ్యాన్ని స్వాగతించారు. జీడబ్ల్యుఎంసీ పరిపాలనా అనుభవం, ఎన్ఐటీ వరంగల్ సాంకేతిక నైపుణ్యం కలిసివచ్చే ఈ భాగస్వామ్యం నగర మౌలిక సదుపాయాల బలోపేతం, ఉద్యోగుల

సామర్థ్య పెంపు, సమర్థవంతమైన పట్టణ నిర్వహణకు దోహదపడనుంది. పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం, ప్రజా అవసరాలను సమన్వయం చేస్తూ వరంగల్ నగరాన్ని సుస్థిర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ఈ ఒప్పందం కీలక అడుగుగా నిలవనుంది. ఎన్ఐటీ సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎస్. శంకర్, ప్రొఫెసర్ ఎం. శశి ఈ ఒప్పందం రూపకల్పన, సమన్వయంలో కీలక పాత్ర పోషించారు. ఈ సమావేశంలో జీడబ్ల్యుఎంసీ సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్యమార్ సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి ఎగ్జామినర్ ఆఫ్ అకౌంటెంట్ జనార్దన్, అకౌంట్స్ ఆఫీసర్ శివ లింగం అన్ని విభాగాల అధికారులు ఎన్ఐటీ వరంగల్ విభాగాధిపతులు, డీన్లు, సీనియర్ విద్యా, పరిపాలనా అధికారులు, జీడబ్ల్యుఎంసీ వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

భూ రీ సర్వే త్వరగా పూర్తి చేయాలి

వరంగల్ ప్రజాదర్బార్ అక్టోబర్ 28:

జిల్లాలో భూ రీసర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం అందించిన రెండు రోవర్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత సర్వే బృందాలకు అందించారు.భూ రీసర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, భూముల కొలతల్లో ఖచ్చితత్వాన్ని పెంచేందుకు ఆధునిక సర్వే పరికరాలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.రీసర్వే ప్రక్రియను నిర్దేశిత సమయంలో పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.రెండు రోవర్ల మొత్తం విలువ రూ.11.42 లక్షల విలువైన ఈ పరికరాల ద్వారా భూ రీసర్వే పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుంది. ఈ రోవర్స్ పంపిణీ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, సహాయ సంచాలకులు సర్వే మరియు రికార్డ్స్, ఆర్డీవో సుమ,డియార్వో విజయలక్ష్మి, తహసీల్దార్లు సంబంధిత సర్వేలు ఉన్నారు.

ముదిరాజ్‌లను బీసీ--ఏలో చేర్చొద్దు

-బీసీ--ఏలోని 57 ఉపకులాలకు అన్యాయం

-ముఖ్యమంత్రి తన ప్రకటనను వెనక్కి తీసుకోవాలి

-హైదరాబాద్ తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర డిమాండ్

హనుమకొండ ప్రజాదర్బార్ అక్టోబర్28:

తెలంగాణ రాష్ట్రంలో బీసీ--ఏ కేటగిరీలో ఇప్పటికే ఉన్న 57 ఉపకులాల సామాజిక న్యాయం విద్యా ఉద్యోగ అవకాశాలు రిజర్వేషన్ ప్రయోజనాలకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర డిమాండ్ చేశారు.బీసీ--ఏలోని 57 ఉపకులాల హక్కులు, ప్రయోజనాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు ఇప్పటికే పరిమిత అవకాశాలతో ముందుకు సాగు తున్న ఆయా కులాల ప్రజలకు మరింత అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. ముదిరాజ్‌లను బీసీ--ఏ కేటగిరీలో చేర్చే ప్రతిపాదనపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని, దీనివల్ల ఇప్పటికే బీసీ--ఏలో ఉన్న 57 ఉపకులాల రిజర్వేషన్ ప్రయోజనాలపై ఎలాంటి ప్రభావం పడుతుందో సమగ్రంగా పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బీసీ--ఏలోని 57 ఉపకులాల హక్కులకు భంగం కలగకూడదనేదే మా ప్రధాన డిమాండ్ ఈ అంశంపై ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను వెనక్కి తీసుకొని సంబంధిత సంఘాలతో చర్చించి, సామాజిక న్యాయానికి అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర కోరారు.ప్రభుత్వం ఈ సమస్యపై తక్షణమే

స్పందించి, బీసీ--ఏలోని అన్ని ఉపకులాల హక్కులు భవిష్యత్తు అవకాశాలకు భరోసా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఖర్గే వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

పరకాల ప్రజాదర్బార్ అక్టోబర్ 28:

ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ నాయకులు బుధవారం పర కాల పట్టణంలోని బస్టాండ్ సర్కిల్‌లో కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహ నం చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు పిలుపు మేరకు పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మం నిర్వహించారు.ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడు తూ.. ప్రధాని పట్ల గౌరవం లేకుండా మాట్లాడటం ప్రజాస్వామ్య సంప్రదా యాలకు విరుద్ధమన్నారు.ఖర్గే తన వ్యాఖ్యలపై దేశ ప్రజలకు బహి రంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్

చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి.జయంతి లాల్,పరకాల మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ ఆకుల శ్రీధర్,పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, ఉపాధ్య క్షుడు మిడిదొడ్డి నరేష్,నాయకులు వినిశెట్టి శారద, పిట్ట కిషోర్, దంచనాదుల సత్యనారాయణ,ముత్యాల దేవేందర్,మెంతుల సురేష్, దామ సతీష్,కక్కు రాజు,సల్లల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలతో నిలువునా మునిగాం!

- పరకాలలో విక్రమ్ ట్రేడర్స్ ఎదుట రైతుల ఆందోళన

-5 నెలలైనా ఎదగని వరి పైరు

- నష్టపరిహారం చెల్లించాలని మైలారం రైతుల డిమాండ్

పరకాల ప్రజాదర్బార్ అక్టోబరు 28:

నకిలీ వరి విత్తనాలు కొనుగోలు చేసి తాము తీవ్రంగా నష్టపోయామంటూ మైలారం గ్రామానికి చెందిన రైతులు బుధవారం పరకాల పట్టణ కేంద్రంలోని 'విక్రమ్ ట్రేడర్స్' ఎరువుల దుకాణం ఎదుట భారీ ఆందోళనకు దిగారు.బాధితుల కథనం ప్రకారం.. విక్రమ్ ట్రేడర్స్ దుకాణంలో 'డబ్ల్యూజీఎల్ 44 (సిద్ధి)' రకం వరి విత్తనాలను కొనుగోలు చేసి,గ్రామంలో సుమారు 150 ఎకరాల్లో సాగు చేశారు.పంట వేసి ఐదు నెలలు గడుస్తున్నా పైరు ఏమాత్రం ఎదగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.చుట్టుపక్కల రైతుల పంటలు కోతకు వస్తుంటే,తాము వేసిన పంట మాత్రం కనీసం ఎదగకపోవడంతో తామంతా మోసపోయామని గ్రహించామన్నారు. కల్తీ విత్తనాలు విక్రయించి తమ పొట్ట కొట్టారని దుకాణ యజమాని పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.తమకు తక్షణమే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని,వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్లోకి ఇటువంటి కల్తీ విత్తనాలు రాకుండా అడ్డుకోవడంతో పాటు,నకిలీ విత్తనాలు విక్రయించిన సదరు ట్రేడర్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

పరకాల మండల స్వేరో నూతన కమిటీ ఎన్నిక

-మండల అధ్యక్షుడిగా మేకల అశోక్,ప్రధాన కార్యదర్శిగా బరిగెల కృష్ణ

పరకాల ప్రజాదర్బార్ అక్టోబరు 28:

స్వేరోస్ సంస్థ పరకాల మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పంకాల పట్టణంలోని గణపతి కళాశాల ఆవరణలో బుధవారం స్వేరో జిల్లా అధ్యక్షుడు మాదారపు నవీన్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు.సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామస్థాయి నుంచి సంస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కమిటీని ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్వేరో స్టీరింగ్ కమిటీ ఇన్చార్జి అమ్ముడి శ్రీనివాస్ ఎల్లూరి నూతన కార్యవర్గ వివరాలను వెల్లడించారు. మండల అధ్యక్షుడు:మేకల అశోక్, ఉపాధ్యక్షుడు: వసుల శ్రీవర్ధన్, ప్రధాన కార్యదర్శి:బరిగెల కృష్ణ,అధికార ప్రతినిధి: కొయ్యడ శివ, కోశాధికారి: బొచ్చు నాని,ఆర్గనైజింగ్ కార్యదర్శి: చిలువేరు అన్వేష్ ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన బాధ్యులు స్వేరోస్ సంస్థ ఆశయా లను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని పిలుపు నిచ్చారు. ప్రతి గ్రామంలోనూ కమిటీలను బలోపేతం చేస్తూ ప్రజలకు అండగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో స్వేరోస్ సంస్థకు చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి పట్టభద్రులు ఓటరుగా నమోదు కావాలి

నడికూడ ప్రజాదర్బార్ అక్టోబర్ 28

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అర్హులైన ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నడికూడ తహసీల్దార్ రాణి సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని పేర్కొన్నారు. అర్హత ఉన్నప్పటికీ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోకపోతే భవిష్యత్తులో ఓటు వేసే అవకాశాన్ని కోల్పోయే పరిస్థితి ఉంటు ందని తెలిపారు. అందువల్ల అర్హులైన పట్టభ ద్రులు అవసరమైన ధ్రువపత్రాలతో సంబం ధిత హెల్ప్ డెస్క్‌లను సంప్రదించి, ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని ఆమె కోరారు.

పరకాలలో గల్లీగల్లీకీ బెల్ట్‌షాపులు!

-అక్రమ మద్యం విక్రయాలను అరికట్టాలి

-బెల్ట్‌షాపుల నిర్మూలనకు ప్రజలు సహకరించాలి: సీఐటీయూ అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్

పరకాల ప్రజాదర్బార్ అక్టోబరు 28:

పరకాల పట్టణంలో గల్లీగల్లీకీ బెల్ట్‌షాపులు వెలుస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని సీఐటీయూ కార్మికుల సంఘం అధ్యక్షుడు మడికొండ ప్రమోద్‌కుమార్ విమర్శించారు.అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కనిపించని గంజాయిని అరికడతామని చెబుతున్న అధికారులు.. కళ్లెదుటే జరుగుతున్న బెల్ట్‌షాపుల మద్యం విక్రయాలను ఎందుకు నియంత్రించడం లేదని ప్రశ్నించారు. వైన్‌షాపుల నిర్వాహకులు ఇళ్ల వద్దకే మద్యం సరఫరా చేస్తూ బెల్ట్‌షాపులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.మద్యానికి బానిసలై యువకులు చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోతుండటంతో కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.బెల్ట్‌షాపులను పూర్తిగా నిర్మూలించి, అక్రమ మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు.ఈ లక్ష్యంతో సీఐటీయూ చేపడుతున్న పోరాటానికి పట్టణ ప్రజలు,కార్మికులు సహకరించాలని ప్రమోద్‌కుమార్ పిలుపు నిచ్చారు.

సంగెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ఎం ఎస్ ఎఫ్,నూతన కమిటీ ఎన్నిక

సంగెం ప్రజాదర్బార్ అక్టోబర్ 28.

సంగెం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న మాదిగ విద్యార్థులతో పద్మ శ్రీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక నాయకుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కళాశాలలో మాదిగ విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా ఇంచార్జీ, చాతాల్ల రమేష్ మాదిగ, హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసిన చరిత్రను వివరించి తెలియజేశారు, ఎమ్మార్పీఎస్ సాధించిన సంక్షేమ పథకాలు గురించి తెలిపారు ,ఈ సందర్భంగా మాదిగ విద్యార్థి సమైక్య ఎం ఎస్ ఎఫ్, నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది . నూతన కమిటీ అధ్యక్షులుగా మెట్టుపెల్లి ప్రభాస్ మాదిగ, ఉపాధ్యక్షులుగా బొజ్జ కార్తికేయ మాదిగ ,అధికార ప్రతినిధి మెట్టుపల్లి దినేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి మెట్టుపల్లి రిత్విక్,ఇమ్మడి రిషి అలాగే ఈ కార్యక్రమంలో సంగెం మండల ఇంచార్జీ కోడూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్ కథనానికి స్పందన

-పత్రికలో వార్త వస్తేనే స్పందిస్తారా అధికారుల నిద్రమత్తుపై గ్రామస్థుల ఆగ్రహం.!

ఎల్కతుర్తి ప్రజాదర్బార్ అక్టోబర్ 28 :

ప్రజాదర్బార్ కథనంతో వైకుంఠ ధామాన్ని శుభ్రం చేసిన అధికారులు

ఎల్కతుర్తి ? మండలం సూరారం గ్రామంలో లక్షల రూపాయ లతో నిర్మించిన వైకుంఠ ధామం సరైన పర్యవేక్షణ లేక పిచ్చి మొక్కలు, తుమ్మ చెట్లతో అడవిని తలపించేలా మారింది. వైకుంఠ ధామంలో పిచ్చి మొక్కలు అని ప్రజా దర్బార్ దినపత్రిక లో వైకుంఠ ధామం దుస్థితిపై వార్తలు రావడంతో స్పందించిన అధికారులు ఎట్టకే లకు తుమ్మ చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించారు. వార్త వస్తేనే తప్ప అధికారులు, గ్రామపం చాయతీ పాలకవర్గం స్పందించకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే లక్షల విలువైన ప్రభుత్వ ఆస్తు లు నిరుపయోగంగా మారుతున్నాయని, ఇకనైనా అధికా రులు బాధ్యత వహించి నిరంతరం పర్యవేక్షిం చాలని గ్రామస్థులు డిమా ండ్ చేస్తున్నారు. వైకుంఠ దామంలో పిచ్చిమొక్కలు వెలుగులోకి తీసుకొచ్చిన ప్రజాదర్బార్ తెలుగు దినపత్రికకు సూరారం గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-వైద్యాధికారి డాక్టర్ సరోజ.

చెన్నారావుపేట, ప్రజా దర్బార్.అక్టోబర్ 28:

వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ సరోజ సూచించారు. గురువారం ఎల్లాయిగూడెం శివారు మాధవనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలోఆమెమాట్లాడారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. దోమల నివారణకు దోమతెరలు వాడాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఖాళీ బకెట్లు, కొబ్బ రి చిప్పలు, కూలర్లు, టైర్లు, ఇతర పాత్రల్లో నీరు నిల్వ ఉంటే దోమల లార్వా వృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రతి వారం నిల్వ నీటిని తొలగించాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో

ఎల్లాయిగూడెం సర్పంచ్ జినుకుల కనకమల్లు, సీహెచ్ఓ భద్రయ్య, హెల్త్ సూపర్‌వైజర్ కీర్యా, హెల్త్ అసిస్టెంట్లు శివాజీ, సరియా, ఆశా కార్యకర్తలు జమున, సునీత, ప్రేమలత, గ్రామ సచివాలయ ఉద్యోగి కనకయ్య పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా హసన్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమం

హసన్ పర్తి ప్రజాధర్బార్అక్టోబర్ 28:

హసన్ పర్తి పోలీస్ ఇన్స్పెక్టర్ ఆకునూరి మహేందర్ ఆధ్వర్యంలో బుధవారం సెయింట్ మేరీస్ హైస్కూల్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ సందర్శన (ఓపెన్ హౌస్) అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, పోలీస్ విధివిధానాలపై అవగాహన విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర ఆయు ధాల వినియోగం సాంకేతిక పరిజ్ఞానం గురించి ఇన్స్పెక్టర్ మహేం దర్ ప్రత్యక్షంగా వివరించారు.అమరవీరుల త్యాగాల స్మరణ దేశ రక్షణ కోసం ప్రజల భద్రత కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమర వీరుల త్యాగాలను విద్యార్థులకు వివరించి వారిలో దేశభక్తిని సమా జం పట్ల బాధ్యతను పెంపొందించారు. చట్టాలపై అవగాహన సైబర్

నేరాలు ట్రాఫిక్ నిబంధనలు మహిళలు, బాలల రక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాల గురించి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ మేరీస్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు హసన్పర్తి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బస్టాండ్ వద్దే కాలువ కబ్జా, పట్టించుకోని పాలకవర్గం!

-డ్రైనేజీ కాలువను దాటి ఆక్రమించి చెట్ల పెంపకం

-ఆర్టీసీ, స్కూల్ బస్సులు తిరగడానికి తీవ్ర ఇబ్బందులు

-గతంలో వార్డు మెంబర్ కావడంతోనే చర్యలు శూన్యమనే ఆరోపణలు

-స్పందించని నూతన పాలకవర్గంపై గ్రామస్థుల ఆగ్రహం

ఎల్కతుర్తి ప్రజాదర్బార్ అక్టోబర్ 28 :

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వీరనారాయణపూర్ గ్రామంలోని ప్రధాన బస్టాండ్ ప్రాంతంలో కొందరి అక్రమణలు ప్రయాణికులకు, వాహనదారులకు తీవ్ర శాపంగా మారుతున్నా యి. బస్టాండ్ వద్ద ఉన్న ప్రధాన డ్రైనేజీ కాలువను ఆక్రమించి విచ్చల విడిగా చెట్లు పెంచినప్పటికీ, సంవత్సరాలు గడుస్తున్నా ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి.

మలుపు తిరగడమే గగనం.

గ్రామం లోపలికి వెళ్లే ప్రధాన రహదారి ఇదే కావడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఇక్కడే ఆర్టీసీ బస్సులు ఆగుతుంటాయి. అలాగే పిల్లలను తీసుకెళ్లే స్కూల్ బస్సులు కూడా గ్రామంలోకి ప్రవేశిం చాలంటే ఇక్కడే మలుపు తిరగాల్సి ఉంటుంది. కానీ, డ్రైనేజీ కాలువ ఆక్రమణ కారణంగా రోడ్డు ఇరుకుగా మారి, బస్సులు మలుపు తిప్పేటప్పుడు డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏ క్షణాన ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రయాణికులు, విద్యార్థుల తల్లిదండ్రులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణం చేయాల్సి వస్తోంది.

అప్పట్లో ఒకరి మినహాయింపు.. నేడు పట్టింపులేమి!

గత పాలకవర్గం హయాంలో ఆక్రమణకు పాల్పడిన వ్యక్తి అదే వార్డుకు చెందిన మెంబర్ కావడంతోనే, ఆయనపై చర్యలు

తీసుకునేందుకు అధికారులు సాహసించలేదనే ఆరోపణలు బల ంగా వినిపిస్తున్నాయి. రాజకీయ ఒత్తిళ్ల కారణంగానే గతంలో ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోలేదని గ్రామస్థులు మండిపడుతున్నారు. ఇకనైనా మారుతున్న కాలానికి తగినట్లుగా నూతన పాలకవర్గం స్పందించి, తక్షణమే ఆక్రమణలను తొలగించి రోడ్డును విస్తరించాలని స్థానికులు, బస్సు డ్రైవర్లు డిమాండ్ చేస్తున్నారు.

సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందజేత

సి ఎం ఆర్ ఎఫ్ మంజూరు కాగా సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు మద్రిపల్లి గ్రామ సర్పంచ్ ద్యాగం సుజాత సుధాకర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుంట రాజుకుమార్,వార్డు సభ్యులు కుక్కమూడి కవిత,రాజేందర్,గాజు శివాజీ,ద్యాగం రాణి నర్సింగం,ఎరుకల పద్మ బుచ్చిరెడ్డి,మాజీ సర్పంచ్ ద్యాగం రాజేందర్,మాజీ ఉప సర్పంచ్ గాజు బిక్షపతి,నాయకులు గాజు చిన్న రాజయ్య,భాషబోయిన సంజీవ,గొర్రె రవి,కుక్కమూడి కట్టయ్య,కొత్తపెల్లి రమేష్,ముద్దం రవి,కుక్కమూడి చిరంజీవి,సిద్ధు,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా చెరువు శివారును చదును చేయడంపై తిమ్మాపూర్ ప్రజల ఆగ్రహం

-గుంటూరు పల్లె గ్రామపంచాయతీ పాలకవర్గంపైచర్యలు తీసుకోవాలి

ఎల్కతుర్తి ప్రజాదర్బార్ అక్టోబర్ 28 :

మా చెరువు శివారును కబ్జా చేయాలని చూస్తే ఊరుకునేది లేదని తిమ్మాపూర్ ప్రజలు, యువత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గత కొంత కాలంగా గుంటూరు పల్లె గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో తిమ్మాపూర్ శివారులోని ఊర చెరువును కబ్జా చేసి ఆక్రమిం చుకోవాలనే దురుద్దేశంతో పోచమ్మ తల్లి దేవాలయం నిర్మించడంతోపాటు బోరు వేశారు. దానితో ఆగకుండా దసరాకు నాలుగు రోజుల ముందు ఊర చెరువు శివారులో భూమి చదును చేసి మొరం నింపారు. దీనిని ఖండిస్తూ తిమ్మాపూర్ సర్పంచ్ ముప్పు మానస మహేందర్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. బుధవారం రోజునా రెవెన్యూ అధికారులు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సదానందం, జి పి కృష్ణ ఆ స్థలాన్ని పరిశీలించడానికి రావడంతో తిమ్మాపూర్ గ్రామంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో ఆ స్థలానికి చేరుకొని తమ చెరువు భూమిని కబ్జా చేసి ఆక్రమించాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. 55 ఎకరాలలో ఉన్న చెరువు కింద 250 ఎకరాల సాగు అవు తుంది.అలాంటి చెరువును ఎవరి అనుమతి లేకుండా గుంటూరు పల్లె వాసులు ఇష్టం వచ్చినట్లు

సుమారు రెండు ఎకరాల భూమిని కబ్జా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తిమ్మాపూర్ గ్రామంలో ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడుతు ందని బాధపడుతుంటే తిమ్మాపూర్ గ్రామ శివారు లోకి వచ్చి గుంటూరు పల్లె వాసులు బోరు వేసి నీళ్లు తరలిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ చెరువు విస్తీర్ణం లోకి వచ్చి భూమి చదును చేసి మొరం పోసి కబ్జా చేయాలని చూస్తు న్న గుంటూరు పల్లె గ్రామపంచాయతీ పాలకవర్గంపై చర్యలు తీసు కొని తమ భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని ప్రజలు అధికారులను కోరారు.

గిరిజన ప్రాంతాలకు డాక్ సేవ కేంద్రాలను మంజూరి చేయాలి

-గటిక అజయ్ కుమార్ చొరవ.

నెక్కొండ ప్రజాదర్బార్ అక్టోబర్28

మారుమూల ప్రాంతాలు, గిరిజనులకు డాక్ సేవలను అందించాలని మాజీ ఎంపీపీ, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మాజీ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్ అన్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని అజ్మీరా మంగ్య తండా గ్రామపంచాయతీకి పోస్ట్ ఆఫీస్ సేవలను అందించాలని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అజ్మీరా మంగ్య తండా గ్రామ సర్పంచ్ మాలోత్ వెంకట్ చౌరవతో ఉప సర్పంచ్ అజ్మీర సుమన్ సమక్షంలో పోస్ట్ ఆఫీస్ సమస్యను పంచాయతీ రాజ్ మాజీ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన అజయ్ కుమార్ హైదరాబాద్ లోని జనరల్ పోస్ట్ ఆఫీస్ తెలంగాణ రీజినల్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్. అనిల్ కుమార్ దృష్టికి తీసుకెళ్ళి, నూతన డాక్ సేవలను ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అజ్మీరా మంగ్య తండా మారుమూల గిరిజన ప్రాంతం కావడంతో, ఇక్కడ సబ్ పోస్టాఫీస్ సేవలు ప్రజలకు అందుబాటులో లేవని, డాక్ సేవల కోసం గ్రామ ప్రజలు సుమారు 4 కిలోమీటర్ల దూరం నడవవలసి వస్తుందని అన్నారు.

వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు రెడ్లవాడ పోస్టాఫీస్‌కు కాలినడకన వెళ్లి పెన్షన్ తీసుకోవాడని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని గుర్తు చేశారు. ఈ వినతిపై స్పందించిన అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్ గ్రౌండ్ రిపోర్ట్ తెప్పించుకుని, సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. మారుమూల గిరిజన ప్రాంతాలకు పోస్ట్ ఆఫీస్ సేవలు తప్పకుండా అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఎల్ నినో తో ముప్పు. రైతులు అప్రమత్తంగా ఉండాలి

-ఏఓ గోపాల్‌రెడ్డి.

చెన్నారావుపేట, ప్రజా దర్బార్, అక్టోబర్ 28:

ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు అప్రమత్తంగా ఉండాలని, రాబో యే యాసంగి సీజన్‌లో నీటి లభ్యత ఆధారంగా పంటలను ఎంపిక చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గోపాల్‌రెడ్డి సూచిం చారు. చెన్నారావుపేట మండలం కోనాపు రంలో ఖేత్ బచావో అభియాన్ లో భాగంగా రైతులకు అవగాహన సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, నీటిని పొదుపుగా వినియోగించే సాగు పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. వరి సాగులో నీటి వినియోగాన్ని తగ్గించే జీరో వరి పద్ధతులపై రైతులు అవగాహన పెంచు కోవాలని తెలిపారు.పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలియదు న్నడం ద్వారా భూసారాన్ని పెంచుకోవ డంతో పాటు కాలుష్యాన్ని కూడా నివారిం చవచ్చని ఆయన పేర్కొన్నారు. నీరు, విద్యు త్‌ను పొదుపుగా వినియోగిస్తూ పర్యావరణహిత వ్యవసాయాన్ని చేపట్టాలని రైతు లకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ మైదం రాకేష్ సుధాకర్, పశువైద్యాధికారి డాక్టర్ జూనీల్, ఉప సర్పంచ్ నర్సింరాములు, పీఏసీఎస్ డైరెక్టర్ ఆవుల రాములు, వ్యవసాయ విస్తరణ అధికారి శశి, రైతులు పాల్గొన్నారు.

ప్రశస్త 2.0 స్క్రీనింగ్ వేగవంతం చేయాలి

-ఎం ఈ ఒ వెంకటేశ్వర్లు

దుగ్గొండి ప్రజాదర్బార్ అక్టోబర్ 28 :

ప్రశస్త 2.0 కార్యక్రమంపై దుగ్గొండి హైస్కూల్లో బుధవారం రోజున మండలం లోని వివిధ గ్రామాల కి చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ,ఉపాధ్యాయులకు ఎం ఈ ఒ వెంకటేశ్వర్లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఈ ఒ మాట్లాడుతూ ప్రశస్త 2.0 స్క్రీనింగ్ ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించుటకు చేపట్టిన కార్యక్రమం కావున ప్రతి ప్రభుత్వ పాఠశాల, ప్రైవేట్ యజమాన్యాల్లో తప్పకుండా సమయానుకూలంగా ఈ స్క్రీనింగ్ చేసి మండలాన్ని మొదటి స్థానంలో నిలపవల సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు టీచర్స్,ప్రైవేట్ యజమాన్యం, ఆర్ పి ఎస్ శ్రీనివాస్, రవి, సంజీవ్ కుమార్ లు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

-మండల విద్యాధికారి భూక్య రవి కుమార్

నెక్కొండ ప్రజాదర్బార్ అక్టోబర్28

నెక్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయునిలకు ప్రశస్త 2.౦పై మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి మండల విద్యాధికారి భూక్య రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రశస్త 2.0 స్క్రీనింగ్ ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించుటకు చేపట్టిన కార్యక్రమానికి ప్రతి ప్రభుత్వ ప్రవేట్ పాఠశాల యజమాన్యాలు స్క్రీనింగ్ చేసి మండలాన్ని మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, అలంకాని పేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఇక్బాల్, సూరిపల్లి ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్, దీక్షకుంట్ల ప్రధానోపాధ్యాయురాలు హేమమాలిని, రెడ్లవాడ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రైవేట్ యజమాన్యం, రిసోర్స్ పర్సన్ మద్ది రాజేష్, గుర్రం చంద్రకాంత్, మండల ప్రత్యేక ఉపాధ్యాయులు పొనకంటి అంజయ్య, ఎంఐఎస్ కోఆర్డినేటర్ కార్తీక్, సిఆర్పి రమేష్, దేవేందర్ చారి, లావణ్య పాల్గొన్నారు.